

శ్రీహనుమాన్ కరాటే అసోసియేషనకు పతకాలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

హైదరాబాద్ కూకట్ పల్లి లో నియుధ లీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన 2వ నేషనల్ కరాటే టోర్నీలో జిల్లా కేంద్రానికి చెందిన శ్రీహనుమాన్ కరాటే, యోగా అసోసియేషన్ విద్యార్థులు ప్రతిభవాటినట్లు ఫౌండర్, సీనియర్ కరాటే మాస్టర్ కె.వెంకటేశ్ తెలిపారు. ఈ టోర్నీలో కటాస్ అండర్-10 విభాగంలో కె.సాయి చరణ్, అండర్-12లో రిత్విక్ సాయి ప్రథమ స్థానంలో నిలిచి పతకాలు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను మాస్టర్ వెంకటేశ్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

నవతెలంగాణ మహబూబ్‌నగర్
1 సోమవారం 10 జూలై 2023

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

మిడ్జిల్ : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు జడ్చర్ల మున్సిపాలిటీ కార్మికులు మృతి చెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం మండలంలోని మున్ననూరు గ్రామ శివారులో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జడ్చర్ల మండలం ఇంద్ర నగర్‌కు చెందిన నాగార్జున (25), చెన్నయ్య (37) జడ్చర్ల మున్సిపాలిటీలో కార్మికులుగా పనిచేస్తున్నారు .మిడ్జిలు మండలంలోని ఓగ్రామానికి శుభకార్యానికి స్కూటీపై వస్తుండగా మున్ననూర్ గ్రామ శివారులోని జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో నాగార్జున అక్కడికక్కడే మృతి చెందగా చెన్నయ్య 108 వాహనంలో జడ్చర్ల ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామలాల్ నాయక్ తెలిపారు.

సమస్యల్లో సర్కారు కళాశాలలు

- పెచ్చు లూడుతున్న భవనాలు
- వర్షం వస్తే కళాశాలలోకి నీళ్లు
- విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్న ఖాళీలు
- సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్

నవ తెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలున్నాయి. వీటి పరిధిలో 9585 మంది విద్యార్థులు చదువుతున్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ గర్ల్స్ జూనియర్ కళాశాలలో జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి దాదాపు 2500 మంది వరకు విద్యార్థులు చదువు అభ్యసిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద మహిళా జూనియర్ కళాశాలగా దీనికి పేరు ఉంది. కానీ సమస్యలు సైతం ఎక్కువగా ఉన్నాయి.

పెచ్చులు ఊడుతున్న భవనం

కళాశాల భవనంలో కొన్ని తరగతి గదులు సెమినార్ హాల్లో పైనుంచి పెచ్చులు ఉడుతూ కళాశాల భవనం శిథిల వ్యవస్థగా తయారవుతుంది. వర్షాకాలంలో క్లాస్ రూమ్ లోకి వర్షపు నీరు ప్రవేశించి, గోడల నుంచి నీరు కారడం, కిటికీలకు డోర్స్ లేకపోవడంతో విద్యార్థులు చదువు కోవడానికి సమస్యగా మారింది.

నీటి సమస్య : గతంలో మిషన్ భగీరథ ద్వారా నీరు అందుబాటులో ఉన్న కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు నిర్మాణం వల్ల కళాశాలలోకి వచ్చే మిషన్ భగీరథ నీరు



పూర్తిగా మూసుకుపోయింది. కళాశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ నేడు మూత పడిపోయింది. అందుబాటులో ఉన్న బోరునీరు తాగడానికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో కళాశాల బయట ఉన్న వీది వ్యాపారుల దగ్గర నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

లెక్చరర్స్ కొరత : కళాశాలలో ఉన్న వృత్తివిద్య కోర్సులలో ఎంఎల్‌టి, ఎంపిహెచ్ డబ్ల్యు, సిజిటి, తదితర కోర్సులకు కేవలం ఒక్కొక్క లెక్చరర్ మాత్రమే ఉన్నారు. కొన్ని సందర్భాల్లో వాళ్ల లీవ్ లో ఉన్న ఆరోజు విద్యార్థులకు బోధించడానికి ఎవరు అందుబాటులో లేకపోతున్నారు కావున ప్రభుత్వం తక్షణమే స్పందించి కళాశాలలో ఉన్న సమస్యల పరిష్కార మార్గం చూపాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరారు.



అందుబాటులో లేని మూత్రశాలలు మరుగుదొడ్లు

కళాశాల మొత్తానికి కేవలం 10 మూత్రశాలలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి గతంలో తాత్కాలిక మరుగుదొడ్లు మూత్రశాలలు ఏర్పాటు చేశారు. డ్రైనేజీ సమస్యతో అవి వాడుకోలో లేకుండా పోయాయి .కళాశాల సమీపాన ఉన్న ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల నుండి పైప్లైన్ తీసుకొని పక్కనే ఉన్న డ్రైనేజీలోకి పంపించడానికి సైతం నిధుల కొరతతో పనులు ఆగిపోయాయి. ఉన్న మూత్రశాలలను శుభ్రం చేయడానికి స్కావెంజర్స్ లేక బయట వ్యక్తుల ద్వారా వారంలో ఒకరోజు మాత్రమే శుభ్రం చేయిస్తున్నారు. దీంతో విద్యార్థులు బస్టాండ్ పక్కనే ఉన్న ఎస్టీ హాస్టల్ లోకి వెళ్లాల్సిన దుస్థితి నెలకొన్నది.

కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తాం. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని అందుబాటులోకి తెస్తాం. కస్తూర్బాలు గురుకులాల ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తామన్న పాలకుల మాటలు నీటిమట్టలుగా మిగిలిపోయాయి. ముఖ్యంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులు సమస్యల సుడిగుండంలో ఉన్నారు. కళాశాల ప్రారంభ సమయంలో దృష్టిలోకి వచ్చిన సమస్యలను పట్టించుకోకుండా ఉత్తమ మార్కులు రావాలని చెప్పుకోవడం ఆస్యాస్పదం.





ప్రహరీ గోడ మెయిన్ గేట్

కళాశాల జాతీయ రహదారికి ఆనుకొని ఉంటుంది గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు మరమ్మతుల్లో భాగంగా ప్రహరీ గోడ ఎత్తు వరకు రోడ్డు నిర్మాణం జరిగింది. దీంతో గతంలో ఉన్న గోడ మొత్తం కూలి పోయింది. కొంతమంది ఆకతాయిలు రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా కళాశాల మారింది. మెయిన్ గేట్ నుంచి కళాశాల లోనికి రావడానికి దారి ఉన్న రోడ్డు నిర్మాణంలో ఎత్తు నుండి కిందికి మట్టి రోడ్డుగా మారింది. కనీసం నీటి రోడ్డు కానీ మెట్లు గాని ఏర్పాటు చేయలేదు దీంతో కళాశాలలోకి ప్రవేశాల కోసం వస్తున్న తల్లిదండ్రులు విద్యార్థులు కళాశాల లెక్చరర్స్ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.



కళాశాల సమస్యలను పరిష్కారం చేయాలి



ప్రభుత్వ కళాశాలలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి. మౌలిక సమస్యలు పరిష్కారం చేయకుండా ఉత్తమ ఫలితాలు రావాలంటే సాధ్యం కాదు. శిథిలావస్థలో ఉన్న భవనాలను నూతనంగా నిర్మించాలి. ముఖ్యంగా డ్రైనేజీ టాయిలెట్ వ్యవస్థను పునరుద్ధరించాలి. ఖాళీలను భర్తీ చేయకుండా బోధన సాధ్యం కాదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే ఖాళీల భర్తీ ప్రక్రియ చేపట్టాలి. లేనిచో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడతాం.

భరత్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహబూబ్‌నగర్

'గృహలక్ష్మి పథకం కింద పేదలకు రూ. ఐదు లక్షలివ్వాలి'



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

గృహలక్ష్మి పథకం కింద పేదలకుం అంటే నిర్మాణం కోసం రూ. 5 లక్షల ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ డిమాండ్ చేశారు ఆదివారం భూత్పూర్ మండలంలోని .హస్నాపూర్ గ్రామంలో ఆ సంఘం ఆధ్వర్యంలో ఇండ్లు లేని పేదల పరిశీలన చేసి వారితో మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో పద్ధతి 9 సంవత్సరాలు గడుస్తున్నాంగ్రామీణ ప్రాంతాల్లోపేదలకు ఉండడానికి ఇండ్లు కూడా లేవని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద పేదల .అందరికీ వసతులు కల్పించి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రాజుల పాండు ,మహిళా కూలీల కన్వీనర్ శివనీల, శాంతన్న, వెంకట్ ,రాములు ,కొండన్న ,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా క్రీడాకారులు తైక్వాండోలో రాణించాలి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



జిల్లా క్రీడాకారులు తైక్వాండోలో రాణిం చాలని మున్సిపల్ వైస్ చైర్మన్ తాటి గణేష్ అన్నారు. ఆదివారం జిల్లా తైక్వాండో సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీ ఆర్ కల్యాణ మంటపంలో నిర్వహించిన ఒకరోజు పుమ్సే జిల్లా స్థాయి సెమినార్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం టైక్వాండో ప్రాక్టీస్ చేయడం వల్ల దేహదారుఢ్యం తోపాటు మానసికంగా ఎదగవచ్చని అన్నారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సురేందర్ బాబు మాట్లాడుతూ తైక్వాండో నిబంధనలను సీనియర్ మాస్టర్లు, క్రీడా. కారులకు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా రాష్ట్ర, జాతీయ స్థాయి పూమ్సే టోర్నీలో పాల్గొనవచ్చని తెలిపారు. కాగా సెమినార్ కు 55 మంది సీనియర్ క్రీడాకారులు, విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అనంతరం బ్లాక్ బెల్ట్ అవార్డింగ్ నిర్వహించి 13 మంది క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సురేందర్ బాబు, ఉపాధ్యక్షులు జి.సాయిలు, ట్రెజరర్ ప్రవీణ్ కుమార్, రాజు, భీమయ్య శంకర్, లయ, వీణ, కార్తీక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

12న పాఠశాలలు, జూనియర్ కళాశాలల బంద్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈనెల 12న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరగబోయే బంద్ ను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు భరత్ కోరారు. ఆదివారం స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న పాఠ్యపుస్తకాలు అందించలేదని మధ్యాహ్న భోజనం పూర్తిస్థాయిలో అమలు కావట్లేదని మన ఊరు మనబడి మనబస్తీ మనబడి నిధులు రాక కనీసం మౌలిక సదుపాయాలు లేక అనేక పాఠశాలలు ఇబ్బందులు పడుతున్నాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్కాలర్షిప్స్ రాక విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని ఆయన అన్నారు. పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు మారుతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగని పూర్తిగా విస్మరించిందని కనీస బాధ్యతతో విద్యారంగంలో బడ్జెట్ కేటాయించకుండా విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారని ఆయన అన్నారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు నందు, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు చిన్న నరసింహ పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల సంపూర్ణ మద్దతు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

టీఎస్ సిపిఎస్ఈయు ఆధ్వర్యంలో ఈరోజు రెడ్ క్రాస్ మీటింగ్ హాల్ లో మహబూబ్ నగర్ జిల్లాలోని వివిధ ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలతో కలిసి పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రపోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా టి.యస్‌సిపిఎస్ఇయు జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి మాట్లాడుతూ పాత పెన్షన్ సాధనే లక్ష్యంగా టి.యస్.సి.పి.ఎస్.ఇ.యు. రాష్ట్ర అధ్యక్షులు గౌ.శ్రీ.స్థితప్రజ్ఞ గారి ఆధ్వర్యంలో ఈనెల 16న జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నుండి పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర ప్రారంభమయి రాష్ట్రంలోని 33 జిల్లాలను కలుపుతూ మహబూబ్ నగర్ జిల్లాలోకి జూలై 30న ప్రవేశిస్తుందని అదేవిధంగా యాదాద్రి లో జూలై 31 న ముగుస్తుందని ఈ రథయాత్ర లో ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి పాత పెన్షన్ సాధించుకోవాలని తెలిపారు. ప్రధాన కార్యదర్శి కే ఎం చంద్రకాంత్ మాట్లాడుతూ సీపీఎస్ రద్దు అనేది ఉద్యమం ద్వారానే ఫలిస్తుందని, అందుకే ఆగస్టు 12న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని కూడా టీఎస్ సీపీఎస్ఈ యు పిలుపునిచ్చిందన్నారు. అన్ని సంఘాలు కూడా సంపూర్ణ మద్దతు ఇస్తున్నందున వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాజగోపాల్ టిజిఓ జిల్లా అధ్యక్షులు, గురు ప్రసాద్ బిసిటియు జిల్లా అధ్యక్షులు, రఘురాం రెడ్డి పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి, బాబు నాయుడు టి పి యు ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు,అయ్యుబ్ అల్ మే వా జిల్లా అధ్యక్షులు, కిషోర్ కుమార్ జి టి ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాజ వర్ధన్ రెడ్డి పి ఈ టి ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి, కృష్ణ కుమార్ గౌడ్ టి ఎన్ జి ఓ, దండు రాఘవ పి ఆర్ టి యు తెలంగాణ, లతో పాటు మిగిలిన సంఘాలు పాల్గొని ఈ పాత పెన్షన్ సాధనా సంకల్ప రథయాత్ర కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ పోస్టర్ ఆవిష్కరణ చేశారు...ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి రాఘవేంద్ర, హన్వాడ,మహమ్మదాబాద్‌మండలాల అధ్యక్షులు మల్లేశ్,విజయ్ కుమార్, అడ్డాకల్ ప్రధాన కార్యదర్శి యాదగిరి, జిల్లా బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, షంషీర్, ధనుంజయ్, కురుమయ్య, ఆంజనేయులు, బాబు, బసప్ప, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ప్రతి ఒక్కరూ ధర్మ మార్గంలో నడవాలి'



మహబూబ్ నగర్ : ప్రతి ఒక్కరూ ధర్మ మార్గంలో నడవాలని ప్రముఖ ధార్మికవేత్త షహజాదే గౌసే అజం హజ్రత్ సయ్యద్ ఆలే ముస్తఫా ఖాద్రీ అన్నారు. భూత్పూర్ మండల కేంద్రంలోని జామీయ మజీద్ ఆవరణలో శనివారం రాత్రి ఫైజానే కాజ్మీయ ధార్మిక సభ నిర్వహించారు ఈ సందర్భంగా సయ్యద్ ఆలే ముస్తఫా ఖాద్రి ధార్మిక సందేశం ఇచ్చారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు తమ ఆదాయం లో కొంత భాగం నిరుపేదల సంక్షేమానికి వినియోగించాలని కోరారు. అదే విధంగా కొత్త కోటకు చెందిన మత పెద్ద మౌలానా అబీద్ హుస్సేన్ ఖాద్రీ, జామియా నిజా మియా కు చెందిన మౌలానా ఇఫ్తేకార్ అహ్మద్ ఖాద్రీ పాల్గొని ప్రసంగించారు. పలువురు భక్తి గీతాలు ఆలపించారు.ధార్మిక సభలో పాల్గొనేవారికి భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జామియా మజీద్ కమిటీ సభ్యులతోపాటు జహంగీర్ పాషా ఖాద్రి, మహమ్మద్ ఇబ్రహీం, మహమ్మద్ అసాద్ ఖాద్రి, రఫీ ఉల్లా ఖాద్రి, అక్తర్ ఖాద్రి, ఆలీం ఖాద్రి , రహీం ఖాద్రి, సయ్యద్ అబ్దుల్ ఖుద్దుస్ ఖాద్రి, ఎంఏ.రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వైస్ చైర్మన్‌గా రాజేష్



మిడ్జిల్ : కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా వైస్ చైర్మన్ గా మిడ్జిల్ మండల్ వాడియాల గ్రామానికి చెందిన చెందిన గడ్డల రాజేష్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నియామక పథకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లీగల్బల్ వైస్ చైర్మన్ రాజేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో దేశంలో అధికారంలోకి తీసుకొచ్చి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రశ్నిస్తున్న యువకుల పైన అక్రమ కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అన్ని సమస్యల పట్ల వారికి అండగా ఉంటానని యువకులు అధైర్య పడవద్దని తెలిపారు. లీగల్ సెల్ జిల్లా వైస్ చైర్మన్‌గా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ కురుమయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో శ్రీనివాసులు గౌడు, సిరాజ్ కాద్రి,లక్ష్మణ్ యాదవ్,రాములుయాదవ్ తాహెర్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మపల్లి ఆలయంలో చోరీకి యత్నిం

బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రంలోని అమ్మపల్లి గ్రామంలో గల అమ్మపల్లి గ్రామానికి ప్రక్కనే ఉన్న లక్ష్మీ నరసింహ ఆలయంలో శనివారం రాత్రి దాదాపు ఒంటిగంట సమయంలో 7 మంది దుండగులు ఆలయంలో ప్రవేశించి గుప్తనిధులు దమ్ముతుండగా గొర్ల కాపరులు మలమూత్ర విసర్జనకు రావటంతో శబ్దం విన్న గొల్ల కాపరులు గ్రామ యువకులకు ఫోన్సమాచారం ఇవ్వడంతో యువకులు ఆలయం చుట్టూ కాపు కాయడంతో ఐదుగురు పరారయ్యారు. అందులో ఇద్దరు గోడ దూకి వెళ్లడానికి ప్రయత్నించగా ఒకరికి కాలు విరిగింది మరొకరు ని రెడీఅండ్ గా పట్టుకొని బాలానగర్ పోలీసులకు అప్పజెప్పారు బాలానగర్ ఎస్ఐ శ్రీనివాస్ గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. గతంలో కూడా దేవాలయంలో చోరీ జరిగిందని స్థానికులు తెలిపారు ఇప్పుడు వీళ్ళని ఎంటరాగేషన్ చేస్తే ఎవరు అని ఇంకా ఎంతమంది ఉన్నారన తెలుస్తుందని స్థానికులు తెలిపారు.

కులవృత్తులకు లక్ష ఆర్థిక సహాయం ఎప్పుడు ?

నవతెలంగాణ - బాలానగర్



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు కులవృత్తుదారులను ఆదుకోవటానికి గత నెల 20వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకున్న వారందరికీ లక్ష రూపాయలు అని చెప్పటంతో చాకలి. మంగలి,వడ్రంగి,కమ్మరి.వడ్డెర పలు కులాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించటంతో ఒక్కొక్క కులానికి చెందినవారు. ఒక్కొక్క గ్రామంలో దాదాపు పదిమందికి పైగా దరఖాస్తులు చేసుకున్నారు 20వ తేదీ తర్వాత ఆన్‌లైన్ నిలిపివేయడంతో కొంతమంది దరఖాస్తు చేసుకోలేకపోయామని తెలిపారు.

డ్రైనేజీలలో మంచినీటితో వాటర్ ఫౌంటెన్లు ఏర్పాటు చేస్తాం : మంత్రి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

వేపూరి గేరి వద్ద ఉన్న పెద్ద డ్రైనేజీ మురికి నీటితో స్థానికులకు దుర్వాసన వెదజల్లుతోందని త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేసిన తర్వాత ఇదే ప్రదేశంలో వాటర్ ఫౌంటెన్లు ఏర్పాటు చేసి స్థానికులు సాయంత్రపు వేళల్లో ప్రశాంతంగా సేదతీరేలా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన పట్టణంలోని అబ్దుల్ ఖాదర్ దర్గ వద్ద ఉన్న రహమానియా బ్రిడ్జిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గతంలో ఇరుకైన రోడ్లు, అధ్వాన్నమైన డ్రైనేజీ సిస్టం వల్ల వర్షాకాలం వచ్చిందంటే రహదారులన్నీ జలమయమై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఉండేవని ఆయన అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత విశాలమైన రహదారులు, జంక్షన్ల అభివృద్ధితో పట్టణానికి ఒక రూపును తీసుకు వచ్చినట్లు తెలిపారు. అప్పన్నపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మించడానికి 12 సంవత్సరాలు పట్టిందని, రైల్వే గేట్ పడినప్పుడు అంబులెన్స్ లు ఆగి ప్రాణాలు పోయే పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు భూత్పూర్ నుండి మహబూబ్ నగర్...జడ్చర్ల నుండి మహబూబ్ నగర్ పట్టణానికి వచ్చేందుకు విశాలమైన రహదారులు నిర్మించామన్నారు. పట్టణం



లోని రహదారులన్నింటిని విస్తరించడమే కాకుండా, జంక్షన్లు సైతం అభివృద్ధి చేశామన్నారు. మున్సిపల్ చైర్మన్ కే.సి నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్లు రామ్ లక్ష్మణ్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ బెంజమిన్, డి.ఎస్.పి మహేష్, ఆర్ అండ్‌బీడి.ఈ సంధ్య, జాతీయ రహదారుల సంస్థ అసిస్టెంట్ ఇంజనీర్ వినోద్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జీపీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- ప్రభుత్వం బేసరత్తుకు వెళ్లకుండా కార్మికులకు న్యాయం చెయ్యాలి
- సీఐటీయూ,ప్రజాసంఘాల నాయకులు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

న్యాయమైన హక్కుల కోసం సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం వేశరథ్ కు వెళ్లకుండా న్యాయం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జేఏసీ కన్వీనర్ నల్లవెల్లి కురుమూర్తి కోరారు. ఆదివారం రోజు గ్రామ పంచాయతీ సిబ్బంది జిల్లాలోని 16 మండలాల్లో సమ్మె కొనసాగిందని తెలిపారు. 4వ రోజుల సమ్మెలో గ్రామపంచాయతీ సిబ్బంది మహబూబ్ నగర్ మండల రూరల్ ఎంపీడీవో ఆఫీస్ ముందు జరిగిన సమ్మె శిబిరంలో పాల్గొన్నారు. ఆయన ప్రసంగిస్తూ న్యాయమైన గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను తక్షణమే ఆమోదించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నాలుగో రోజు



భూత్పూరు, మూసాపేట అడ్డాకుల, జడ్చర్ల, మిడ్జిల్ ,బాలనగర్, రాజాపూర్ దేవరకద్ర, సీసీ కుంట, తదితర మండలాల్లో పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరైనట్లు తెలిపారు. బాలనగర్ మండల కేంద్రంలో వంటావార్పు ,గండీడ్ మహమ్మదాబాద్ మండలంలోని వంటలు చేసుకుని కార్మికులు నిరసనలు తెలిపారని ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ రూరల్ ఎంపీడీఓ కార్యాలయం ముందు జరిగిన సమ్మె లో సీఐటీయూ జిల్లా నాయకులు రాజ్‌కుమార్ ,ప్రగతిశీల గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకట రాములు, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ,సీఐటీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు బాల నాగయ్య, వీరన్న వెంకటస్వామి ,యాదయ్య పాల్గొన్నారు.

మిడ్జిల్ : గ్రామ పంచాయతీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని గ్రామపంచాయతీల సంఘం మండల అధ్యక్షులు జంగయ్య ప్రభుత్వాన్ని కోరారు. సమ్మెలో భాగంగా ఆదివారం మండల కేంద్రాల్లో నాలుగో రోజు కార్మికులు విన్నిత నిష్ట తెలిపారు. ప్రభుత్వం వెంటనే యూనియన్ నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రోజురోజుకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్లు బాలస్వామి, చెన్నయ్య, మైబు వెంకటమ్మ బాగ్యమ్మ ,మైసమ్మ, కార్మికులు పాల్గొన్నారు.



పూరి గుడిసెలోనే నివాసం

- డబల్ బెడ్ రూమ్ ల కోసం ఎదురుచూపులు
- గృహలక్ష్మి పథకం ఎక్కడ ?

బాలానగర్ : బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామంలో హరిజనవాడలో పూరి గుడిసెలోషలోని కాలం గడుపుతున్నారు. బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామ పంచాయతీలు 20 సరిహద్దు గ్రామాల తండాలు ఉన్నాయి తరాలు మారిన తమ తలరాతలు మారటం లేదని హరిజనవాసులు వాపోయారు .ఒక ఇంటికి కూడా సీసీ రోడ్డు లేదు అండర్ డ్రైనేజీలు అంతంత మాత్రమే ఉండటంతో గ్రామ వాసులు ఆందోళన చెందుతున్నారు ఒక్కరికి కూడా పక్కా గృహం లేకపోవడంతో ఎప్పుడు కురుతాయో తెలియని పరిస్థితిలో ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలం వస్తుందని ఇల్లు కూలుతుందని ప్లాస్టిక్



కవర్లతో గుడిసెలను ఏర్పాటు చేసుకుంటున్న సంఘటన హరిజనవాడలో దాదాపు 500 కుటుంబాలు ఉంటాయి కేవలం 10 15 మందికి మాత్రమే పక్కా ఇండ్లు ఉన్నాయి మిగతా వారందరికీ పెంకుటిన్లు ఉన్నాయి ఇదేమిటని ప్రశ్నించగా గత్యంతరం లేక కాలం గడుపు తున్నా మని కాలనీవాసులు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా గృహలక్ష్మి పేరుపైన మూడు లక్షల రూపాయలు ఇస్తే తాను రెండు రూములు వేసు కుంటామని

డబుల్ బెడ్ రూమ్ ల కోసం గృహలక్ష్మి పథకం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నప్పటికీ వారి కళ నేటికీ నెరవేరలేదు. బాలానగర్ మండలం పరిధిలోని గౌతాపూర్ , పెద్దాయిపల్లి గ్రామాలలో కేవలం 60 డబుల్ బెడ్రూములు నిర్మించారు. ఇప్పటికీ ప్రారంభోత్సవానికి నోచుకోలేదు.

హరిజనులు.. హరిజనవాడలో గతంలో నుంచి ఇబ్బందికరంగానే ఉందని వారి ఇండ్లకు దారి లేక సందులో ఉంటా చేరు కుంటున్నారు. వారికి స్థలాలు లేకపోవడం కుటు ంబాలు పెరగటంతో ఉన్న ఇంట్లోనే సర్దుకు పోతు న్నారని తెలిపారు.

గత్యంతరం లేక ప్రజలు కాలం గడుపుతున్నారు

పక్కా ఇండ్లు ఉన్నాయి. మిగతా వారందరికీ పెంకుటిన్లు ఉన్నాయి. ఇదేమిటని ప్రశ్నించగా గత్యంతరం లేక కాలం గడుపుతున్నామని కాలనీవాసులు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా గృహలక్ష్మి పేరుపైన మూడు లక్షల రూపాయలు ఇస్తే తాను రెండు రూములు వేసుకుంటాం కాలనీవాసులు తెలిపారు.

గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్

మేస్త్రీ రాయుడుకు ఘన నివాళి

వీపనగండ్ల : మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో డి.రాయుడు(45) అనారోగ్యంతో శనివారం రాత్రి చనిపోయాడు. విషయం తెలుసుకున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాజు, మేస్త్రిల్ల సంఘం జిల్లా కార్యదర్శి నిక్సన్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి డి.బాల్‌రెడ్డి, గ్రామ తాపీ మేస్త్రీల నాయకులు వెళ్లి మేస్త్రీ రాయుడుకు ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం దహన సంస్కరణలకు మేస్త్రీల సంఘం నుంచి రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతను అకస్మాత్తుగా చనిపోవడంతో ఆ కుటుంబం వీధిన పడిందన్నారు. ప్రభుత్వం నుంచి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. అతనికి నలుగురు ఆడపిల్లలు, ఒక కొడుకు ఉన్నారు. అతను భవన నిర్మాణ కార్మికునిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేస్త్రీల సంఘం నాయకులు లక్ష్మయ్య, నరసింహ, మల్లేష్, కృష్ణయ్య, శేఖరయ్య పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ -ఆత్మకూరు

అమరచింత మండల పరిధిలోని కొంకన్ వానిపల్లి గ్రామంలో కొన్ని రోజుల క్రితం దేవర్ల మహేష్ విద్యుత్ ప్రమాదంలో చనిపోయాడు. ఇతను గతంలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్నాడు. అందుకుగాను రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి అయన కుటుంబానికి 2లక్షల రూపాయల చెక్కును పంపడం జరిగింది. అయితే చెక్కును మహేష్ భార్య సంధ్యకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మహేష్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నారాయణపేట జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు నాగరాజుగౌడ్, రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ప్రభుత్వం ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు



నవతెలంగాణ -వనపర్తి రూరల్

తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత వనపర్తి జిల్లాలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అన్యాయాన్ని ఆదివారం నాడు ఏడో వార్డు పీర్లగుట్ట నందు వార్డు కౌన్సిలర్ నక్క రాములు ఆధ్వర్యంలో ప్రతి ఇంటి కి తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ పథకాలను ప్రజలకు మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ పట్టణ పార్టీ పరిశీలకులు అరుణ్ ప్రకాష్ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ బండారు కృష్ణ కంచరవి మంగళం తిరుమల్ గోపాల్ యాదవ్ గంధం శరవంద స్టార్ రహీం నాగన్న యాదవ్ కోఆప్షన్ సభ్యులు ఇమ్రాన్ షఫీ బొబ్బిలి ప్రేమ్ కుమార్ గంధం పరంజ్యోతి అవార్డులో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు ప్రజలకు వివరిస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహిళా జీవితం సాధికారతమైందని ఆడబిడ్డ కొడితే ఆడపిల్లన అనే ఈ లోకంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆడబిడ్డల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కడుపులో బిడ్డ ఉన్నప్పుడే బాలింతకు పౌష్టిక ఆహారానికి బాలింత అకౌంట్లో 14 వేల రూపాయలు జమ చేయడం జరుగుతుందని పుట్టిన బిడ్డకు వెంటనే కెసిఆర్ కిట్టు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రఘు, చీర్ల కేశవులు హెచ్ ఎస్ కుమార్ బి శ్రీనివాసులు సోషల్ మీడియా కన్వీనర్ నాగరాజు మాజీ మార్కెట్ డైరెక్టర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగంధర్ రెడ్డి పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు

మంత్రి చొరవతో చురుకుగా సాగుతున్న రోడ్డు విస్తరణ సుందరీకరణ పనులు



వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చెరువుతో వనపర్తి లో రోడ్డు విస్తరణ సుందరీకరణ పనులు చెరుకుగా సాగుతున్నాయని మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రం ఏర్పాటు అయిన తర్వాత పెరిగిన విపరీతమైనటువంటి ట్రాఫిక్ ను గమనించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి ప్రజల చిరకాలవంచ 30 సంవత్సరాల ఈ ప్రాంత ప్రజల అదృష్టం మేరకు రోడ్డు విస్తరణ పనులు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి పేద ప్రజలను ఒప్పించి రోడ్డు విస్తరణకు పూనుకున్నారు నష్టపోయిన వారికి డబల్ బెడ్ రూమ్లలో కూడా సాయం చేసి దాదాపు 90శాతం ఓడి విస్తరణలు పూర్తి కావాల్సిన సందర్భంగా విస్తరణ అయిన రోడ్లను సెంటర్ లైటింగ్ తో పాటు డివైడర్ను ఏర్పాటు చేసి డివైడర్ మధ్యలో అందమైన చెట్లను గ్రీనరీని ఏర్పాటు చేసి పట్టణ రోడ్ల సుందరీకరణకు శ్రీకారం చుట్టారు ఇందులో భాగంగా అమెరికాలో ఉన్న స్థానిక నాయకులకు ఫోన్ చేసి చెప్పడంతో పనులను వేగవంతం చేయాలని ఆదేశించడంతో రాజీవ్ చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు జరుగుతున్న సుందరీకరణ పనులను పరిశీలించి పుట్ట మట్టిని ఎర్రమట్టిని చెట్ల పెంపుదలకు ఉపయోగించాలని అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు.

సాయిచంద్‌కు ఘన నివాళ్లు



ఆత్మకూరు: ఆత్మకూరు పట్టణంలో రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ గాయకుడు కీర్తిశేషులు స్వర్గీయ సాయిచంద్ దశదినకర్మలో భాగంగా ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని గాంధీచౌక్ దగ్గర బీఆర్ఎస్ మండల కమిటీ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయిచంద్ అమర్‌హై అంటూ నినాదాలు చేశారు. సాయిచంద్ తన పాట కళా నైపుణ్యంతో కొన్ని లక్షల మంది ఆత్మీయతను సంపాదించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల నాయకులు విష్ణు, కురుమూర్తి, వెంకటేష్, ఆనంద్, రమేష్, శ్యామ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

దౌర్జన్య కారుల నుంచి రక్షణ కల్పించాలి

- కొనుగోలుదారులు

వీపనగండ్ల : వీపనగండ్ల మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఇండ్ల స్థలాలుగా ఉన్న గౌటాను స్థలాన్ని మా తాత యగు ముంత బాలయ్య 1983 సంవత్సరంలో బోరెల్లి అయ్యలు, బోరెల్లి మిద్దె అయ్యలు, బోరెల్లి కిష్టయ్య గార్ల దగ్గర వారి ఇంటి స్థలాలను కొనుగోలు చేసి మొత్తం రూపాయలు ఆనాడే చెల్లించి ముగ్గురి దగ్గర సాదా కాగితాలు వ్రాయించుకున్నాడు. నాటి నుంచి మా తాత అట్టి స్థలాలలో గడ్డివాములు, పశువుల కొట్టాలు, వ్యవసాయ పనిముట్లు పెట్టుకొని కబ్జాలో ఉన్నాడు. మా తాత మరణానంతరం వారి కొడుకులైనా ముంత నరసింహ, ముంత వెంకటస్వామిలకు సమ భాగాలు పెట్టుకుని ఎవరి వాటాలో వారు కబ్జాలో ఉండి గడ్డివాములు పెట్టుకొని ఉంటున్నారు. మా తాత ఇట్టి ఇండ్ల స్థలాలను కొన్ననాడు మా కుటుంబానికి ఎలాంటి భూములు లేని పేద కుటుంబం. గోవర్ధనగిరి గ్రామ శివారు పరం పోగు సర్వే నెంబర్ 168 లో చెట్లు కొట్టుకొని రెండు ఎకరాల భూమిని సాగు చేసుకుంటుంటే ఆనాటి ప్రభుత్వ రెవెన్యూ యంత్రాంగం ఈత చెట్లు కొట్టాడని నాన్ బేయిలబుల్ కేసు పెట్టి మహబూబ్నగర్ జైల్లో మూడు నెలల పాటు శిక్ష అనుభవించాడు. శిక్ష పూర్తి అయిన తరువాత అదే భూమిని రెండు ఎకరాల ను తిరిగి సాగు చేసుకుంటూ ఇద్దరు కొడుకులకు ఒక్కొక్కరికి ఎకరా భూమిని వాటా పెట్టి పంచాడు. మా తాత కొన్న నాటికి మా కుటుంబం పేద కుటుంబముగా ఉండి మా తాత ఊరూరూ తిరిగి సున్నం అమ్ముకొని కుటుంబాన్ని పోషించాడు. కొనుగోలు చేసిన ఇంటి స్థలాలను 40 సంవత్సరాల నుంచి అనుభవిస్తూ ఉంటే ఇటీవల ఇదే గ్రామానికి చెందిన బోరెల్లి గోపాలు, బోరెల్లి కిష్టయ్య, బోరెల్లి రామస్వామి, బోరెల్లి నాగమ్మ బోరెల్లి గోవిందు, బోరెల్లి బిచ్చన్న బోరెల్లి ఎల్లయ్య, బోరెల్లి బాలమ్మలు ముక్కుమడిగా మా స్థలాల పైకి వచ్చి మా గడ్డివాములను తొలగిస్తూ మా హద్దులను చెదరగొట్టుతూ ఉండగా నేను నా భార్య మరియు ముంత వెంకటస్వామి మా తమ్ముడు రవి అడ్డుకోబోయిన మమ్ములను నానా రకాల బూతులు తిడుతూ దళితుల మన నేపముతో మా పైనే దాడి చేసినారు. మా స్థలాల పైకి వచ్చి మమ్ములను నానా రకాల బూతులు తిట్టి దాడి చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్సై గారికి మరియు డి.ఎస్.పి వనపర్తి గారికి ఫిర్యాదు చేసినాము. వారి నుంచి మాకు ప్రాణభయం ఉంది. కాబట్టి మాకు రక్షణ కల్పించాలని మా ఆధీనంలో ఉన్న స్థలాల మీదికి రాకుండా చర్యలు తీసుకోవాలని కూడా కోరడం జరిగింది.

షుగర్ వ్యాధిగ్రస్తులకు...

వాటర్ ఆపిల్ ఒక వరం

- జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో దిట్ట
- వాటర్ యాపిల్స్‌ను తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది
- గుండెకు సంబంధించిన సమస్యలు దరి చేరవు



నవతెలంగాణ -కందనూలు

వాటర్ యాపిల్.. ఈ పండును మనలో చాలా మంది రుచి చూసే ఉంటారు. దీనిని రోజ్ ఆపిల్, జంబు ఫలం అని కూడా పిలుస్తుంటారు. ఈ పండ్లు నిమ్మజాతికి చెందినవి. ఈ మొక్క శాస్త్రీయ నామం సైజీజియం జాంబోస్. ఈ పండ్లు మనకు విరివిరిగా లభిస్తాయి. వీటిని తినడం వల్ల మనం రుచికి రుచిని ఆరోగ్యానికి ఆరోగ్యంతోపాటు మన శరీరానికి అవసరమయ్యే విటమిన్ ఏ, విటమిన్ సి, ఫైబర్, ప్రోటీన్, క్యాల్షియం, థయామిన్, నియాసిన్, ఐరన్, సల్ఫర్, పొటాషియం వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఈ పండ్లను తినడం వల్ల మనం చక్కటి ఆరోగ్యాన్ని పొందవచ్చు. డయాబెటిస్‌తో బాధపడే వారు ఈ పండ్లను తినడం వల్ల ఇందులో ఉండే "జాంబోసిన్ "అనే ఒక రకమైన ఆల్కలాయిడ్ పిండి పదార్థాలను చెక్కరగా మార్చకుండా అడ్డుకుంటుంది. ఫలితంగా రక్తంలో చెక్కర స్థాయిలు అదుపులో ఉంటాయి. అంతేకాకుండా ఈ పండ్లలో నీటిశాతం, ఫైబర్ అధికంగా ఉండడం వల్ల నీళ్ల విరోచనాలు, మలబద్ధకంతో పాటు జీర్ణ సమస్యలను తగ్గించడంలో ఎంతో దోహదపడతాయి. వాటర్ యాపిల్స్‌ను తినడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగడంతో ఇన్ఫెక్షన్‌ల బారిన పడకుండా చర్మ సమస్యలు కూడా తగ్గు ముఖం పడతాయి. వాటర్ యాపిల్‌లో యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ ఆక్సిడెంట్ లక్షణాల వలన క్యాన్సర్, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, మెదడుకు సంబంధించిన



ప్రమాదకరమైన వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ముఖ్యంగా ఈ పండు క్యాన్సర్ కణాల పెరుగుదలను అరికడుతుంది. అంతేకాకుండా ఈ పండ్లను తినడం వల్ల శరీరంలో మలినాలు, విష పదార్థాలు తొలగిపోయి శరీరం శుభ్రపడుతుంది. కంటి చూపు మెరుగుపడడంతోపాటు అంటు వ్యాధుల బారిన పడకుండా వాటర్ యాపిల్ మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది.వీటిని కూడా తప్పకుండా ఆహారంలో భాగంగా తీసుకోవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. చూసారు కదా! వాటర్ ఆపిల్ తినడం వలన ఎన్ని రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో.. మరి ఇంకెందుకు ఆలస్యం ఈ వాటర్ ఆపిల్ ఎక్కడ కనిపించినాగాని వదలకండి.!

జీర్ణ వ్యవస్థ మెరుగుపరచడంలో వాటర్ ఆపిల్



ఈ పండులో ప్రొటీన్లు, డైటరీ ఫైబర్‌లు అధికంగా ఉంటాయి. ఫలితంగా మన జీర్ణవ్యవస్థను మెరుగుపరిచి మలబద్ధకం, విరేచనాలు, జీర్ణ సంబంధ సమస్యలు రాకుండా నివారిస్తుంది. అలాగే ఈ పండు తినడం వలన శరీరంలో ఉండే అధిక కొలెస్ట్రాల్ కరిగిపోయి బరువు తగ్గుతారు. అలాగే షుగర్ వ్యాధి గ్రస్థులకు ఈ వాటర్ ఆపిల్ ఒక. మంచి మందు అని చెప్పడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదనే చెప్పాలి.

-వైద్య నిపుణులు లక్ష్మారెడ్డి

ఆకలి మంటల పోరాటం ఆగదు

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



నవ తెలంగాణ వనపర్తి

ఆకలి మంటల పోరాటం ఆగదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 4వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. నాటి నుండి గ్రామ పంచాయతీ కార్మికులు 11వ పీఆర్సీని వర్తింపజేయాలని పోరాటాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి నిత్యం కృషి చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం మేము నెంబర్ 48ని తీసుకువచ్చి పాఠశాలలను, ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని అదనపు పని భారం మోపిందే తప్పా వేతనాలను చెల్లించడంలో, ఇతర సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపలేదన్నారు. జివో నెంబర్ 51 తీసుకువచ్చి కార్మికుల పని భద్రతను దూరం చేసి మల్టీపర్పస్ వర్కర్స్‌గా మార్చివేసి పని భారాన్ని పెంచిందన్నారు. కార్మికులకు రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ఇస్తామని ముఖ్యమంత్రి హామీనిచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా అమలుకు నోచుకోవడం లేదన్నారు. వచ్చే వేతనాలు కుటుంబ పోషణకు సరిపోక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులందరికీ కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాద భీమా 10 లక్షల రూపాయలు చెల్లించాలని, 60 సంవత్సరాలు నిండిన వారికి ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తూ వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు. కార్మిక సంఘాలను కలుపుకొని జూలై 6వ తేదీ నుండి గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలోకి వెళ్లారన్నారు. అధికారులు వేధింపులు ఆపాలని, ఈలోపు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చేసి గ్రామ పంచాయతీ రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపి గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూజిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎన్.రాములు, నాయకులు మద్దిలేటి, గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వనపర్తి మండల నాయకులు రాములు, రాజు, రాంచందర్, హన్మంతు నాయక్, చంద్రయ్య, శ్రీను, పెంటన్న, మోహన్, గునెమ్మ, ప్రేమిల, నాగమ్మ, నారమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు

- కొల్లాపూర్ ఆర్టీసీ బస్ డ్రైవర్ నిర్లక్ష్యం

నవతెలంగాణ -రేవల్లి



బస్సులో ఆర్టీసీ డ్రైవర్లు ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని నాగపూర్ గ్రామ ప్రయాణికులు అన్నారు. నాగపూర్ గ్రామంలో ఆదివారం ఉదయం 7గంటల 56 నిమిషాలకి ఆర్టీసీ బస్సు కొల్లాపూర్ నుంచి నాగర్‌కర్నూల్ వెళ్లేదారిలో నెంబర్ గల (టీఎస్06 జడ్0163) బస్సు నాగపూర్ గ్రామ ప్రయాణికులను ఎక్కించుకొని డ్రైవర్ బస్సు నడుపుతున్నాడు. అదిగమనించిన నాగపూర్ గ్రామ ప్రయాణికులు డ్రైవర్ ఒక చేతితో స్టీరింగ్ మరొక చేతితో ఫోన్ మాట్లాడడం సరికాదని హెచ్చరించారు. ఈ బస్సులో ముప్పై నుంచి నలభై మంది ప్రయాణికులుబ ఉన్నారు. కొల్లాపూర్ బస్సు " డిపో "కు సంబంధించింది. ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని తెలిసినా, నిర్లక్ష్యంగా ప్రభుత్వ ఉద్యోగులే ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే ప్రమాదమని తెలిసినా కూడా ఇలా చేయడం కరెక్ట్ కాదన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ డ్రైవర్ అన్ననే అని నమ్మకంతో బస్సులో ప్రయాణిస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ఆర్టీసీ నిబంధనలను పాటించి ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చే బాధ్యత డ్రైవర్లదేనని వారు సూచించారు.

టీడీపీ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలి



నవ తెలంగాణ కొత్తకోట

టీడీపీ పార్టీకి మళ్ళీ పూర్వ వైభవం తీసుకురావాలని అందుకు గ్రామ గ్రామాన గ్రామ కమిటీలు నిర్వహించాలని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కిషన్ నాయక్ అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో టీడీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో టీడీపీ పార్టీ చేసిన కార్యక్రమాలను అలాగే మన నాయకుడు దివంగత ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను గ్రామాలలో ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అలాగే మండల కమిటీలు కూడా నిర్వహించుకుందామని తెలిపారు. గ్రామ కమిటీలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బాలకొండయ్య యాదవ్, టౌన్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్, సీనియర్ నాయకులు ఈ గోకరయ్య, శ్రీనివాసులు, ఎండి సుల్తాన్, జనార్దన్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్సీ విభాగం నాయకులు ఏం భాస్కర్, చంద్రమోహన్, ఎండి వలియోద్దీన్, బోయకొండన్న, మేస్త్రి వెంకటయ్య, ఎస్ ఈశ్వరయ్య, నాగరాజు, సంకిరెడ్డి పల్లె శ్రీనివాసులు శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

ఇష్టం లేనివారికి టౌన్ ప్రెసిడెంట్ ఎలా ఇస్తారు

- సీనియర్లను విస్మరిస్తున్న బడా నాయకులు

నవ తెలంగాణ కొత్తకోట



కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు జోరుగా కొనసాగుతుంది. రాష్ట్రం నుండి తీసుకుంటే జిల్లా వరకు కాంగ్రెస్ పార్టీలో లొల్లి సురువైంది. దేవరకద్ర నియోజకవర్గంలో కూడా అదే పరిస్థితి ఉంది. కొత్తకోటలో రెండు వర్గాలకు సంబంధించిన వారు కూడా వాళ్లకు వాల్లే ఒకరిపై ఒకరు సెటైర్లు వేసుకుంటున్నారు. ఆదివారం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆయా మండలాల నూతన కమిటీలు నిర్ణయించారు. అందులో భాగంగా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షునీ ఎంపిక ఇష్టం లేకుండానే పేరును ఖరారు చేశారని సీనియర్ నాయకులు గుస్సుమంటున్నారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న మమ్మల్ని ఎంపిక చేయకుండా కొత్తగా పార్టీలో చేరిన వారికి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని కార్యకర్తల సమావేశంలో చర్చించారు. పార్టీలో ఉన్న బడా నాయకులు కొందరికి మాత్రమే ప్రియార్టీ ఇస్తున్నారని సీనియర్లను పక్కకు పెడుతు ఎటువంటి కార్యక్రమాలకు సమాచారం ఇవ్వకుండా దూరం పెడుతున్నారని పలువురు సీనియర్లు అనుకుంటున్నారు. టౌన్ అధ్యక్షులుగా 7మందిని ఎంపిక చేసి కార్యకర్తలు సంతకాలు పెట్టి అధిష్టానానికి పంపిస్తున్నట్లు కార్యకర్తలు తెలిపారు. కానీ ఇక్కడున్న రాష్ట్ర, జిల్లా నాయకులు తమ ఇష్టానుసారం వ్యవరిస్తూ ఇష్టం లేని వారి పేరును అధిష్టానానికి పంపిస్తూ కార్యకర్తల మనోభాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని, పార్టీ తీవ్రంగా నష్టపోతుందని అధిష్టానం గుర్తించి ఏడుగురులో ఒకరిని ఎంపిక చేసి పార్టీ భవిష్యత్తుకు పునాది వేస్తారని సీనియర్లు కోరుతున్నారు. అనంతరం టౌన్ ప్రెసిడెంట్ కోసం పని చేసే వారి జాబితా తయారుచేసి అధిష్టానానికి పంపారు. అందులో రాములు, డబ్బా సలీం, చీర నాగన్న, నరేందర్ రెడ్డి, జనంపల్లి ప్రసాద్, క్రాంతి కుమార్, చాంద్ పాషా వీరిలో ఎవరో ఒకరిని టౌన్ అధ్యక్షునిగా ఎన్నుకోవాలని అధిష్టానాన్ని కోరారు.

పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

నవతెలంగాణ - వంగూరు

రానున్న రోజులు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వీస్తున్నాయని జడ్పిటిసి కేవీఎన్.రెడ్డి అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. రానున్న ఎన్నికలలో అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వేయడం ఖాయమని ఆయన తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఈసారి ప్రజలే ఓటు హక్కుతో తీర్పు ఇస్తారని అన్నారు.

అభివృద్ధి పనులను చూసే బీఆర్ఎస్‌లో చేరిక

- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

నవ తెలంగాణ -పెద్దకొత్తపల్లి



బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకను, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 50మంది ఆదివారం తన క్యాంపస్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి వారికి పార్టీ కండువాను కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని కొల్లాపూర్ నియోజక వర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. ప్రతిపక్ష నేతలు అభివృద్ధిని చూసి, చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలను, స్వార్ధ రాజకీయాలను చేస్తూ పబ్బం గడుపుతున్నారని ఆయన అన్నారు. భవిష్యత్తులో సీఎం కేసీఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు తెచ్చి అభివృద్ధి చేసుకుందామని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గణేష్ రావు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

బాధితురాలి కుటుంబానికి ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

పెద్దకొత్తపల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన అచ్యుత రాణి అనే పదేళ్ల చిన్నారి కిడ్నీ సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసిన కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి వెంటనే స్పందించి అచ్యుతరాణికి మెరుగైన వైద్యం కోసం 8లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించి ఆదివారం బాధితురాలు కుటుంబానికి అందజేశారు. ఆపద సమయంలో ఆదుకున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



సాయిచంద్‌కు ఘన నివాళ్లు



నవతెలంగాణ -కొత్తకోట :

తెలంగాణ ఉద్యమ గాయకుడు తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన దశదిన కర్మకు జిల్లా అధికార ప్రతినిధి గాడిలాప్రశాంత్, జిల్లా యూత్ నాయకులు కే.శ్రీనివాస్ జీ, సీనియర్ నాయకులు నరేష్ యాదవ, టౌన్ యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి జనంపల్లి, కిరణ్, రవికుమార్ రెడ్డి, బండారి అమరేందర్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కలాలు, గళాలు జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో పాలమూరు కవులు

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదివారం హైదరాబాద్ లో తెలంగాణ సారస్వత పరిషత్ డా దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో అంతర్జాతీయ సంస్థ ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళావేదిక హైదరాబాద్ శాఖా ఆధ్వర్యంలో కలాలు గళాలు 127వజాతీయశతాధికకవిసమ్మేళనంను నిర్వహించడం జరిగింది ఈ సదస్సులో పాలమూరు జిల్లా కవులు వల్లబాపురం జనార్ధన్, కె.ఎల్.సత్యావతి,ఖాజమైన్ వుదిన్ ,పులి జమున, ఎమ్.ఎస్.విజయ్ కుమార్, సుంకరి బసవరాజప్ప గారు పాల్గొన్ని తమతమ గాళాలను వినిపించినందుకు శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ గుర్రం జాషువా అవార్డు గ్రహీత కత్తిమండ ప్రతాప్ గారు, అంతర్జాతీయ సమన్వయకర్త శ్రీ మతి కొలు రామవతి, జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టి లలిత, కట్టా భాగ్యలక్ష్మి, ఈశ్వరిభూషన్, నిశిత్, నిర్వాహకులు, సతీష్ ఎర్ర, రాజేంద్ర ప్రసాద్, జి.కె, నారాయణ, కవులు రచయితలు కళాకారులు మొదలై వారుపాల్గొన్నారు .



బాధితునికి వీల్ చైర్ అందజేత..

నవ తెలంగాణ- వెల్దండ



వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ ఈదమ్మ బండ తండాకు చెందిన నినావత్ లోక్య నాయక్ ఇటీవల పక్షవాతం వ్యాధి కి గురై కాళ్ళ , చేతులు చచ్చుబడిపోయాయి నడవలేని స్థితికి చేరుకున్నాడు. లోక్యా నాయక్ కు వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్ , జియాగూడ కమెలా యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్‌లు ఆదివారం బాధితునికి అందజేశారు. మెరుగైన ఆరోగ్యానికి కోసం డాక్టర్లు సూచించిన సలహాలు, సూచనలు పాటించి ఆరోగ్యంగా ఉండాలని వారు లోక్యనాయక్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ గండయ్య,టిఆర్ఎస్ నాయకులు నారాయణ నాయక్ ,రాజు యాదవ్ , మండలి శ్రీనివాస్ , కోటి , నిజాం, మల్లేష్ , శంకర్ , దుద్య , పాండు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేత

నవతెలంగాణ- తెలకపల్లి



మండల పరిధిలోని గట్టు నెల్లికుదురు గ్రామానికి చెందిన దుబ్బ బాలరాజు ఇటీవల అనారోగ్యానికి గురికాగా విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ సుగుణ బాబు గౌడ్ నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకోగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి లెటర్ ను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరి జనార్దన్ రెడ్డి ఆదేశం మేరకు ఆదివారం రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి లెటర్ అను బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు గ్రామ సర్పంచ్ సుగుణ బాబుగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి గ్రామ సర్పంచ్ గ్రామ పార్టీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామం ఉప సర్పంచ్ తిరుపతయ్య గ్రామ పార్టీ నాయకులు భాస్కర్ గౌడ్ దండు బిచ్చలయ్య బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పేదింటి పెద్దన్న ద్యాప నిఖిల్ రెడ్డి..

- కాంగ్రెస్ మండల నాయకులు.

నవతెలంగాణ - ఊర్కొండ



ఆపద సమయంలో నేనున్నానంటూ భరోసా ఇస్తూ ఆర్థిక సహాయం అందించడంలో మాధారం సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి పేదింటి పెద్దన్న అని మండల ప్రజలు ఆయన సేవలను కోనియాడుతున్నారని ఊర్కొండ మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం ఊర్కొండ మండల కేంద్రానికి చెందిన వడ్డే వెంకటేష్(50) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ద్యాప నిఖిల్ రెడ్డి గారికి తెలియజేశారు. తక్షణమే స్పందించిన నిఖిల్ రెడ్డి నిఖిలన్న యువసేన పేరిట 5వేలు, అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు వంగ సంతోష్ కుమార్ రెడ్డి 3వేలు మొత్తం రూ.8000/- మృతుడి కుటుంబ సభ్యులకు. కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంఠం విజయుడు, టౌన్ ప్రెసిడెంట్ ఎండి. ఆరిఫ్, సేవాదళ్ మండల అధ్యక్షుడు పోలె గణేష్, 5 వార్డ్ మెంబర్ రవివాల్మీకి, మాజీ ఉప సర్పంచ్ కంఠం యాదయ్య, కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య, వెంకటేష్, గోపాలు, శ్రీకాంత్, చందు, దయాకర్, శంకర్, విష్ణు, పాండు జుబేర్, ఆది నారాయణ, తదితరులు ఉన్నారు.

రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవ తెలంగాణ- ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలంలోని కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు 18.06.23 లోపు పొందిన అర్హత ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలి అని ఉప్పునుంతల వ్యవసాయ అధికారిణి యం. సునీత కోరారు. 18-59 వయస్సు ఉన్న రైతులు రైతు భీమా పథకానికి అర్హులు అని తెలిపారు. 05.08.2023 ఆఖరి గడువు అని తెలిపారు. రైతు స్వయంగా వచ్చి దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ బుక్, రైతు ఆధార్ కార్డు కాపీ, నామినీ ఆధార్ కార్డు కాపీ ఇచ్చి వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కొల్లాపూర్ రోడ్ వద్ద నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభించిన మాజీ మంత్రివర్యులు డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి, వంశీ చంద్ రెడ్డి ఏఐసిసి కార్యదర్శి మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధిక అధికారంలోకి రాబోతోందని దానికి నిదర్శనం కర్ణాటక ఎన్నికల ఫలితాలే నన్నారు ప్రస్తుతం దేశవ్యాప్తంగా అన్ని సర్వేలు కాంగ్రెస్కు అనుకూలంగా చూపుతున్నాయని దాని ఆధారంగానే కాంగ్రెస్ పార్టీ నేతలంతా ఈ ఆరు నెలలు కృతనిచ్చేయంతో పనిచేసే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. అంతకుముందు పార్టీ కార్యాలయ ప్రారంభానికి నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నకు ఈనెల 20న జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు పార్టీకి పదవికి సైతం రాజీనామా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డా.మల్లు రవి, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు డా.వంశీకృష్ణ మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి అర్థం రవి, పిసిసి మెంబర్ బాలగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్య గౌడ్, నాగర్ కర్నూల్ మండల పార్టీ అధ్యక్షుడు కోటయ్య, తాడూరు మండల పార్టీ అధ్యక్షుడు ఐతోలే లక్ష్మయ్య, తిమ్మాజీపేట మండలం పార్టీ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, బిజినాపల్లి మండల పార్టీ అధ్యక్షుడు మిద్దె రాములు, తెలకపల్లి మండల పార్టీ అధ్యక్షుడు సంతోష్ రావు, కౌన్సిలర్స్ ఎండీ నిజాముద్దీన్, తీగల సునీంద్ర, సుల్తాన్, సీనియర్ నాయకులు నారాయణ గౌడ్, బలగౌడ్ ఇతర ముఖ్య నాయకులు, నియోజకవర్గాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా విసన్న కర్రల చంద్రకుమార్ ఎంపిక

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా నాగర్ కర్నూలు జిల్లా, అచ్చంపేటకు చెందిన విసన్న కర్రల చంద్రకుమార్ ను ఎంపిక చేయడం పట్ల ఉమామహేశ్వర క్షేత్ర ఆలయ చైర్మన్ కందూరు సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుస్వభావి సౌమ్యశీలి అయినా చంద్రకుమార్ కు ఆర్యవైశ్య మహాసభలో సముచిత స్థానాన్ని ఇవ్వడం అచ్చంపేట ప్రాంతానికి గర్వ కారణమనీ అన్నారు. చంద్రకుమార్ సేవలతో ఆర్యవైశ్య మహాసభ సేవా, అభివృద్ధి కార్యక్రమాలలో ముందుకు వెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇంటి జాగాకు పట్టా వచ్చేవరకు పోరాడుదాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు.
- 2006లో కొనుగోలు చేసిన ఈ భూమిని పేద ప్రజలకు ఇళ్లస్థలాలకు ఎందుకు పంచలేదు
- ఇంటి స్థలానికి పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ. 15 లక్షల రూపాయలు ఇవ్వాలి



నవతెలంగాణ పెంట్లవెల్లి

మండల కేంద్రంలో 11 రోజులుగా 22, 27 సర్వే నెంబర్లలో గుడిసెలు వేసుకొని పోరాటం చేస్తున్న గుడిసె వాసులకు సిపిఐఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు, సిపిఐ ఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డి ఈశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2006లో కొనుగోలు చేసిన ఈ భూమిని పేద ప్రజలకు ఇళ్లస్థలాలకు ఎందుకు పంచలేదని ప్రభుత్వాన్ని నిలదీశారు ఈరోజు పేద ప్రజల పక్షాన నిలబడి ఉద్యమం చేస్తున్న ఉద్యమ నాయకులపై అబండాలు వేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు, స్థానిక ఎమ్మెల్యే దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు, ఇల్లు లేని ఇంటి స్థలం లేనటువంటి వారికి నిరుపేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు, జిల్లావ్యాప్తంగా 8కేంద్రాల్లో ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని అక్కడ జీవనం కొనసాగిస్తారని వారికి సీపీఐ(ఎం) పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు, ఇంటి స్థలానికి పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 15 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, రాష్ట్రవ్యాప్తంగా 70 కేంద్రాల్లో గుడిసెలు వేసి పోరాటం చేస్తున్నామని వారికి సిపిఐ ఎం అండగా ఉంటుందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతు, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు తరుణ్, కెవిపిఎస్ నాయకులు శ్రీనివాసులు, గుడిసెల పోరాట సంఘం నాయకులు రామకృష్ణ, రాము, ప్రమీల, గుండమ్మ, లక్ష్మీ, కురవమ్మ, శారదమ్మ, చిన్న ఎల్లయ్య ,నీలమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదం జరిగితే కానీ.. స్పందించరా..

నవ తెలంగాణ- వెల్దండ

అధికారుల నిర్లక్ష్యం.. అలసత్వానికి నిదర్శనంగా వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలోని రైతు వేదిక వద్ద రోడ్డు కిరువైపులా ప్రమాదకరంగా గుంతలు తీసి ప్రమాదం జరిగే వరకు వేచి చూస్తారా.. అంటూ..గ్రామస్తులు సహనం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. పెద్దాపూర్ గ్రామం నుండి కుప్పగండ్ల గ్రామానికి వెళ్లే దారి రైతు వేదిక సమీపంలో గ్రామంలోని వర్షపు నీరు వెళ్లేందుకు సిసి రోడ్డు కింద నుండి గునలు ఏర్పాటు చేసేందుకు గ్రామపంచాయతీ అధికారులు రోడ్డు కిరువైపులా గుంతలు తీశారు. సిసి రోడ్ కింది భాగంలో నుండి వర్షపు నీరు వెళ్ళేందుకు పైపులను అమర్చారు.. కానీ రోడ్డుకి ఇరువైపులా గుంతలు పూడ్చడం మరిచారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయంతో ప్రయాణాలు చేస్తున్నారు.



ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలు పుడ్చలని గ్రామస్తులు , వాహనదారులు కోరుతున్నారు.

గ్రామపంచాయతీ కార్మికులను బెదిరించడం దుర్మార్గ



కందనూలులో..

- ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత
- జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి
- సిఐటియు మండల కార్యదర్శి డి చంద్రకళల
- పంచాయతీ కార్మికులకు నెలకు 26వేల జీతం ఇవ్వాలి బిఎస్పి డిమాండ్



తిమ్మాజిపేటలో..

నవతెలంగాణ- కందనూలు

సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులను ప్రభుత్వం బెదిరించడం దుర్మార్గమని గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేసి వేతనాలు పెంచాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె మూడో రోజులో భాగంగా ఆమె మద్దతు తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు మరణిస్తే 10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వమే చెల్లించాలని ఆక్రమంగా తొలగింపులు ఆపాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు జీవో నెంబర్ 51 సవరించి మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ప్రమాద బీమా కల్పించాలని గ్రాడ్యుటి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆదివారం పండుగ సెలవులు జాతీయ ఆర్జిత సెలవు దినాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు 11వ పిఆర్సి ప్రకారం మినిమం బేసిక్ 19 వేల రూపాయలు చెల్లించాలని జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600 ఆపరేటర్స్ ఎలక్ట్రిషన్ డ్రైవర్లకు కారోబార్ బిల్ కలెక్టర్లకు 19 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోయూనియన్ మండల రామకృష్ణ కురుమయ్య తిరుపతయ్య వెంకటస్వామి రాము వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

తెలకపల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు మండల కార్యదర్శి డి చంద్రకళ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో 4వ రోజు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సిఐటియు మద్దతు ప్రకటించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలని కనీస వేతనం26 వేల రూపాయల వేతనాలను అమలు చేయాలని, ప్రమాదంలో మరణించిన జి పి కార్మిక కుటుంబాలకు 10 లక్షల రూపాయల నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లించాలని ,ఈఎస్ఐ పిఎఫ్ ప్రత్యేక గ్రాండ్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు గ్రామ పంచాయతీ సహాయ కార్యదర్శులుగా పదోన్నతి ఇవ్వాలని జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండి సైదులు, ప్రధాన కార్యదర్శి లింగస్వామి, సహాయ కార్యదర్శులు రాములు, రామకృష్ణ,పెంటయ్య, ఉపాధ్యక్షులు వెంకట లక్ష్మయ్య,పార్వతమ్మ ,రాజు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

బిజినేపల్లి :మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులకు బహుజన సమాజ్ పార్టీ నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ బోనాసి రామచందర్ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులను సన్మానాలతో సరిపెట్టడమే కాకుండా వారికి ఉద్యోగ భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలని మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని ప్రమాదవశాత్తు మరణించిన వారికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని ఆదివారం మరియు పండగ సెలవులు జాతీయ ఆర్జిత సెలవు దినాలను అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల వెంకటేశ్వర్లు తుమ్మ మహేష్ రామకృష్ణ కురుమయ్య బాలరాజు రాము మండల అధ్యక్ష కార్యదర్శులు రాములు మైబూస్ మల్లేష్ స్వామి సురేష్ కురుమయ్య బీఎస్పీ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు మహేష్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ ఆనంద్మండల ప్రధాన కార్యదర్శి శివకృష్ణ పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : కరోనా సమయంలో గ్రామపంచాయతీ కార్మికుల సేవలు మరువలేనివి అని యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ 4వ రోజు సమ్మె కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు కరోనా సమయంలో వీరి సేవలు మరువలేమని, గుర్తింపు తెచ్చే విధంగా ప్రశంస పత్రాలు శాలువాలతో సన్మానించడం సరికాదన్నారు. అలాగే ప్రమాదవశాత్తు మరణించిన వారికి ప్రమాద బీమా క్రింద 10 లక్షల రూపాయలను అందించాలని డిమాండ్ చేసారు. ఈ క్రమంలో తిమ్మాజిపేట మండలం అధ్యక్ష కార్యదర్శులు బాలరాజు సురేందర్ స్వామి మైపాల్ రమేష్ సత్యం ప్రసాద్ సూర్యం మారుతి శ్రీశైలం ఎల్లయ్య కురుమయ్య సైదమ్మ కృష్ణయ్య ప్రసాద్ పార్వతమ్మ ఎల్లమ్మ వెంకటమ్మ పాల్గొన్నారు.

వెల్దండ : పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై కార్మికులు చేపట్టిన దీక్షలు ఆదివారం తో 4వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా జిపి కార్మికుల సంఘం నాయకులు మాట్లాడుతూ.. న్యాయమైన కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. గ్రామాలలో పెట్టి చాకిరి చేస్తున్న కార్మికుల పై ప్రభుత్వ మొండి వైఖరి ప్రదర్శించకుండా సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మురళీధర్ , యాదయ్య, లక్ష్మి నారాయణ ,వెంకటేష్ , బొజ్జయ్య , మహిపాల్ ,విమల్ , వెంకయ్య , భీమమ్మ , పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి బిఎస్పీ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ ప్రభుత్వంని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె శిబిరాన్ని బిఎస్పీ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ ఆదివారం సందర్శించారు. కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా కార్యదర్శి బోనాసి రాంచందర్, అసెంబ్లీ ఇంచార్జ్ మోహన్ రెడ్డి, అసెంబ్లీ అధ్యక్షులు మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, మండల అధ్యక్షులు మీదింటి సురేందర్ నాయకులు బాలనాగులు, రామకృష్ణులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని బస్సు షెల్టర్ ముందు చేపట్టిన గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ఆదివారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు మల్లయ్య, మదిలేటి, ఎదురపల్లి రవి, రవీందర్, సాయిరాం, పగిడాల శిరీష, దేవరపాక రవి, రామచంద్ర గౌడ్, జి ఎల్లయ్య, డి హంస జలాల రేణుక, రాములమ్మ, ఎల్లమ్మ, చెన్నమ్మ, పలు గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



వెల్దండలో..

ఎన్నికల కోడ్ కు ముందే బదిలీలు పదోన్నతులు చేపట్టాలి

కందనూలు : స్టేట్ తెలంగాణ యూనియన్ భవన్ నాగర్ కర్నూల్ నందు జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు మామిళ్ళ సుదర్శన్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ప్రారంభమై దాదాపు రెండు నెలలు కావస్తున్న అనేక పాఠశాలలో ఉపాధ్యాయులు సరిపడలేక విద్యాభివృద్ధి అవరోధంగా మారింది. రాష్ట్రంలో 15 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉన్నప్పటికీ భర్తీ చేయక ప్రభుత్వము విద్యావ్యవస్థను చిన్నచూపు చూస్తుంది టెట్ నిర్వహించి తొమ్మిది నెలలు గడిచిన ఇంతవరకు టిఆర్టి నిర్వహించకపోవడం శోచనీమన్నారు. అంతేకాకుండా ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు గత ఐదు సంవత్సరాలుగా ఉపాధ్యాయులు నిరాశ నిస్పృహలతో తమ విధులను నిర్వహిస్తున్నారు. ఎన్నికల కోడ్ రాకముందే ఉపాధ్యాయుల బదిలీలు పదో పూర్తిచేయాలని డిమాండ్ చేస్తున్నారు 310 జీవో ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు అనేక రాష్ట్రాలలో పాత పెన్షన్ విధానాన్ని కొనసాగిస్తున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో నేటికీ అమలుకు నోచుకోకపోవడం కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఈ సందర్భంగా ఎండగట్టారు. పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను తక్షణమే నియమించి పాఠశాలల పరిశుభ్రతకు సహకరించాలన్నారు అనేక పాఠశాలల్లో తాగునీటి వసతి కరువైందన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో అనేక పాఠశాలలకు నిధులు మంజూరు కాక పనుల జాప్యాన్ని అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి %బా%. మురళి రాష్ట్ర అదన ప్రధాన కార్యదర్శి ఎస్ ఈశ్వర్ రాష్ట్ర కార్యదర్శి కే రమేష్ నాగర్ కర్నూల్ మండల ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు తాడూరు మండల అధ్యక్షులు కే కరుణాకర్ రెడ్డి జిల్లా నాయకులు మద్దిలేటి నరసింహ కాశన్న బి మల్లయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిషేధిత నాటు సారా, నల్ల బెల్లం పట్టివేత

- 120 కిలోల నల్ల బెల్లం, 12 లీటర్ల నాటు సారా పట్టివేత
- ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు
- ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలు సీజ్
- ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ బాల రాజు

నవ తెలంగాణ అచ్చంపేట రూరల్



నిషేధిత నాటు సారా తయారీకి ఉపయోగించే నల్లబెల్లాన్ని తరలిస్తున్న వ్యక్తిని అలాగే నాటుసారాను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేశామని ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ బాలరాజు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట మండల పరిధిలో ఎప్పటి లాగానే రూటు వాచ్ నిర్వహిస్తుండగా లింగోటం గ్రామ పరిధిలో కారులో తరలిస్తున్న నాటు సారా తయారీకి ఉపయోగించే నిషేధిత 120కిలోల నల్లబెల్లాన్ని, పల్కపల్లి గ్రామ పరిధిలో ద్విచక్ర వాహనంలో తరలిస్తున్న ఆరు లీటర్ల నాటు సారాన్ని అలాగే హాజీపూర్ గ్రామంలో ద్విచక్ర వాహనంలో తరలిస్తున్న నిషేధిత 6 లీటర్ల నాటుసారాన్ని పట్టి వేయడంతో పాటు వీటిని తరలిస్తున్న శ్రీను, శివ, అంజి అను ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది ఆసిఫ్, నవీన్, రవి , రఘు, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

ఉమామహేశ్వర క్షేత్ర అన్నదానానికి 50 వేల విరాళం

- ఆలయ చైర్మన్ కందూరు సుధాకర్

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

శ్రీశైలం ఉత్తర ద్వారంగా విరా జిల్లుతూ ప్రముఖ శైవ క్షేత్రంగా ఖ్యాతిగాంచిన నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట మండలంలోని ఉమామహేశ్వర దేవస్థానాన క్షేత్ర అభివృద్ధికి అచ్చంపేట వాస్తవ్యులు కీర్తిశేషులు పోకల మధుసూదన్ ధర్మపత్ని కీర్తిశేషులు రమా గార్ల జ్ఞాపకార్థకంగా వారి కుమారుడు పోకల సంతోష్ కుమార్ 50వేల 116 రూపాయల విరాళం ఇవ్వడం జరిగిందని ఉమామహేశ్వర దేవస్థాన చైర్మన్ కందూరు సుధాకర్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. దేవస్థానం గతంలో కంటే చాలా అభివృద్ధి చెందిందని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశారని, రూముల సౌకర్యం, పార్కింగ్ షెడ్, ఆలయ ప్రాంగణం ఆహ్లాదకరంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేశారని, ఉమామహేశ్వర దేవస్థానం దర్శనార్థం కోసం వచ్చిన భక్తులకు నిత్యం నిర్వహించుచున్న అన్నదాన కార్యక్రమానికి మా వంతుగా 50వేల 116 రూపాయలు రూపాయలు విరాళం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇచ్చి పెద్ద మనసు చాటుకున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఉమామహేశ్వర దేవస్థానం అభివృద్ధి చెందిన తర్వాత కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుండే కాక విజయవాడ, నెల్లూరు, విశాఖపట్నం, ఆంధ్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శనానికి రావడం జరుగుతుందనీ, వచ్చిన వారందరికీ ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. దాతలు కూడా స్పందించి ఆలయ క్షేత్ర అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరావు, అర్చకులు, ఉమామహేశ్వర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



అరుదైపోతున్న నాటక ప్రదర్శనలు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అరుదైపోతున్న నాటక కళ రంగాన్నికి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేలా, వారిలోని కళాకారులను బయటికి తీసుకువచ్చి ప్రపంచానికి పరిచయం చేసేలా నా వంతు కృషి చేస్తానని అచ్చంపేట ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. అచ్చంపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో నిర్వహించిన శ్రీ సత్య హరిచంద్ర నాటక ప్రదర్శనను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటక ప్రదర్శన కలలు చాలా అరుదయ్యావని, వారిలో ఉన్న కలలను బయటి ప్రపంచానికి తెలియపరచి ప్రపంచానికి పరిచయం చేసే దిశగా కృషి చేస్తామన్నారు. నాటక ప్రదర్శన కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, లోక్య నాయక్, పర్వతాలు ముదిరాజ్, తిరుపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

12న విద్యాసంస్థలు బంద్

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం జూలై 12న పాఠశాలలు, ఇంటర్ కళాశాలల రాష్ట్ర వ్యాప్తంగా బంద్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ తెలిపారు.రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 12 న రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐడీఎస్ఓ ఆధ్వర్యంలో పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నామని అన్నారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని ఎస్సీ హాస్టల్లో విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్ జిల్లా నాయకులు రవి వినయ్ అభిరామ్ బన్నీ తదితరులు పాల్గొన్నారు

'ముస్లిం మైనార్టీలు రాజకీయంగా ఎదగాలి '

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలలో ముస్లిం మైనార్టీలకు 20 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని తెలంగాణ పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డిని నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ అలీ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలు రాజకీయంగా ఎదిగి చట్టసభల్లో ఉన్నట్లయితే ముస్లిం మైనారిటీలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చట్టసభల్లో ముస్లిం మైనారిటీలపై మతతత్వ బిజెపి పార్టీ, మతం ముసుగులో ఏనాడు ముస్లిం మైనారిటీల సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేయని ఎంఐఎం పార్టీలు చేసి ఆగడాలను ఎదురుకోవడం కేవలం ముస్లిం మైనార్టీల వల్లే సాధ్యమవుతుందని వివరిస్తూ ముస్లిం మైనార్టీలకు చట్టసభల్లో 20 స్థానాలు, రెండు ఎంపీ సీట్లను కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని కోరుతూ డిమాండ్ చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియా గాంధీకి రుణపడి అధికారంలోకి తేవడమే కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీల లక్ష్యమని, రాబోయే ఎన్నికలలో అధిక శాతం ముస్లింలు మైనార్టీలు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్నారని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తేవడానికి ముస్లింల పాత్ర కీలకంగా ఉంటుందని ఆయన అన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి భాద్యత

- మున్సిపల్ చైర్మన్ కేశవ్
- పారిశుద్ధ్య పనుల తనిఖీ



జోగులాంబ గద్వాల : పట్టణ పరిసరాల పరిశుభ్రత అందరి భాద్యత అని మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్.కేశవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని లింగంబావి, పాత బస్టాండ్, వైస్సార్ సర్కిల్,కూరగాయల మార్కెట్,నవరంగ్ థియేటర్ తదితర ప్రాంతాలను ఆకస్మికంగా శానిటేషన్,పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసి పర్యవేక్షించారు.అదేవిదంగా మురికి కాలువల పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రధాన రహదారుల కాలువలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్ధలను చెత్త,చెదారని శుభ్రం చేయించారు. వర్షపు నీరు ఎక్కడ నిల్వకు ండా ఉండాలని, వాటికీ ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. చిరు వ్యాపా రులు టీ స్టాండ్ యజమానులతో ఎక్కడ పడితే అక్కడ టీ కప్పులు చెత్త, చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను బయట వేయకుండా మున్సిపాలిటీ వాహనాలలో వేయాలని పేర్కొన్నారు. పట్టణం పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని గద్వాల పట్టణ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఇంచార్జ్ మన్సూర్ రెహమాన్,రంగన్న, జవాన్లు నర్సింహా, చిన్న , పారిశుద్ధ్య సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో పర్యటించిన బీఎస్పీ నాయకులు



గట్టు : పల్లెబాటలో భాగంగా ఆదివారం గట్టు మండలం రాయపురం గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు పర్యటించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అక్కడున్న యువకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీఎస్పీ గద్వాల్ నియోజకవర్గ అధ్యక్షులు బలిగేరా రాజు, అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం జిల్లా అధ్యక్షులు మాచార్ల ప్రకాష్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ సిద్ధాంతాలను వాళ్లకు వివరించి ఎన్నో సంవత్సరాలుగా అనేక పార్టీలకు మనం ఓట్లు వేస్తున్నాం కానీ మన బతుకులు ఏ మాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సారి బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేస్తే ఖచ్చితంగా మన బతుకులు మారుతాయని చెప్పారు. యువతకు కచ్చితంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని, నిరుపేదలకు అన్ని అవకాశలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

హానికరమైన పరిశ్రమలు స్థాపించొద్దు


- కేఎన్‌పీఎస్ జిల్లా నాయకులు బండారి నర్సప్ప



మరికల్ : హానికరమైన పరిశ్రమలు స్థాపించొద్దని కుల నిర్మూలన వ్యతిరేక పోరాట సమితి జిల్లా నాయకులు బండారి నర్సప్ప అన్నారు. ఆదివారం మండలంలోని చిత్తనూరు ఇథనాల్ కంపెనీ ఎదురుగా ఎక్లా స్పూర్ గెట్ వద్ద చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని ప్రారంభమైన నిరవధిక రిలే ధర్నాలు ఆదివారానికి 9వ రోజుకు చేరుకుంది. కుల నిర్మూలన వ్యతిరేక పోరాట సమితి జిల్లా నాయకులు బండారి నర్సప్ప ప్రారంభించి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో రకర కాల కాలుష్య, హానికరమైన పరిశ్రమలు పెడుతున్నారని, ఈ పరిశ్రమలకు పెద్ద ఎత్తున భూసేకరణ చేసి రైతు చేతిలో భూ ములు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆహార కొరత సృష్టిం చడానికి పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నారని, అయా ప్రయత్నాలను మనం తిప్పి కొట్టాలని అన్నారు. ప్రభుత్వ రంగాలలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ప్రజలకు అన్ని సదుపాయాల అవకాశాలు కలుగుతాయని, ప్రైవేటు పెట్టుబడి దారులు పరిశ్రమలు ఏర్పాటు చేస్తే కేవలం లాభాలు మాత్రమే దండుకుని, ప్రజల జీవితాలను నాశనం చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రైవేట్ రంగ ంలో ఏర్పాటవుతున్న చిత్తనూర్ ఇథనాల్ కంపెనీని అడ్డుకోవాలని పిలుపు నిచ్చారు. అందుకు ఎలాంటి పోరాటాలకైనా సిద్ధంగా ఉండాలని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ ధర్నాలో కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె చక్రవర్తి, కే ఎస్ పీ ఎస్ జిల్లా నాయకులు మహాదేవ్, చిత్తనూరు నుంచి రవీందర్ రెడ్డి, ఎక్లాస్పూర్ నుంచి బండారి మల్లేష్, బండారి తిరుపతయ్య, బండారి వెంక టయ్య, బండారి నరేందర్,యూ. మధు, బీ. కురుమూర్తి, కొండమ్మ, సత్యమ్మ, సుజాత పద్మమ్మ , బండారి నర్సప్ప,చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తస్మాత్.. జాగ్రత్త ..!

- వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు మెండు?



జోగులాంబ గద్వాల : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలడం సర్వసాధారణం.తగు జాగ్రత్తలు తీసుకుంటే సీజనల్ వ్యాధులు బారిన పడకుండా మనల్ని మనం రక్షించుకోవచ్చు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధుల నుంచి జాగ్రత్తలు ఎలా తీసుకోవాలి, డెంగ్యూ సోకితే ఏం చేయాలి. వర్షాకాలం వచ్చిందంటే వేసవి నుంచి ఉపశమనం లభించడమే కాకుండా సీజనల్ వ్యాధుల భయం కూడా పట్టుకుంటుంది. దోమల బెడదతో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధుల బారిన పడే అకాశాలు లేకపోలేదు.

డెంగ్యూ సోకితే తీసుకోవాల్సి జాగ్రత్తలు..

వర్షాకాలం ప్రారంభం కాగానే డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వ్యాధుల భయం వెంటాడుతుంటుంది. ముఖ్యంగా డెంగ్యూ ప్రమాదం పొంచి ఉంటుంది. డెంగ్యూ అనేది అతి ప్రమాదకరం. డెంగ్యూ వచ్చిందంటే చాలు ప్లేట్‌లెట్ల సంఖ్య వేగంగా తగ్గి ప్రాణాంతకంగా మారుతుంది. డెంగ్యూలో ప్లేట్‌లెట్ కౌంట్ అనేది చాలా ముఖ్యమైంది. ప్లేట్‌లెట్స్ కౌంట్ ఎంత ఉండాలి.. ఎలా పెంచుకోవాలనేది తెలుసుకుందాం. డెంగ్యూ సోకితే గంట గంటకూ కౌంట్ పడిపోతుంటుంది. వెంటనే ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గినప్పుడు తక్షణం ప్లేట్‌లెట్స్ ఎక్కించకపోతే ప్రాణాలకే ప్రమాదం. ఆరోగ్యవంతుడైన మనిషి శరీరంలో ప్లేట్‌లెట్ల సంఖ్య 3-4 లక్షల వరకూ.. ఇది 60- 80 వేల వరకూ పడిపోయినా నష్టం లేదు. కానీ 20 వేలకంటే దిగువకు పడిపోతే మాత్రం ప్రమాదకరంగా భావిస్తారు. రోగి ప్రాణాలకే ముప్పు. ఈ పరిస్థితుల్లో వెంటనే ప్లేట్‌లెట్స్ ఎక్కించాల్సి ఉంటుంది.సాధారణంగా రక్తదాత ఇచ్చిన రక్తంలోంచి ఎర్రరక్తకణాలు, ప్లాస్మా, ప్లేట్‌లెట్లను వేరు చేసి ప్లేట్‌లెట్లను విడిగా ప్యాక్ చేసి అవసరమైనవారికి ఎక్కిస్తుంటారు. ఈ ప్రక్రియ బ్లడ్ బ్యాంకుల్లో జరుగుతుంటుంది. మీ బ్లడ్ అక్కడ ఇచ్చి మీక్కావల్సిన ప్లేట్‌లెట్లను సేకరించవచ్చు. అయితే ఇలా కాకుండా ఎప్పట్నించో అనాథిగా అమల్లో ఉన్న పద్ధతి ఉంది. అది బొప్పాయి ఆకుల రసం లేత బొప్పాయి ఆకులను పిండి రసం తీయాలి. ఈ రసాన్ని ఉదయం, రాత్రి డెంగ్యూ రోగులకు తాగిస్తే చాలా వేగంగా ప్లేట్‌లెట్లు పెరిగిపోతాయి.

మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలపై సర్వే



ఉండవల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొర తీసుకొని స్వచ్ఛభారత్ కింద ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి, ఇంకుడు గుంతలు ఉండాలని పనులు చేపట్టింది. గ్రామాల్లోని కుటుంబాలు మరుగుదొడ్లు వాడుతున్నారా.. లేదా.. అని మానవపాడు మండలంలోని చెన్ను పాటి చంద్రశేఖర్‌నగర్ గ్రామాల్లో అధికారులు అధికారులు సర్వే చేపట్టారు. గ్రామంలో పోడి, తడి చెత్తను సేకరించి ఇవ్వాలని సర్వే అధికారులు కుటుంబాల యజమానులకు తెలిపారు. పరిశుభ్రత పాటించాలని, నిత్యం కార్మికులు కాలనీలోకి వెళ్లి చెత్త సేకరించి డంపింగ్ యార్డ్ లో వేసి వర్మీకంపోస్ట్ ఎరువులు తయారు చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సర్వేలో అధికారులు ఇంటింటికీ తిరిగి పరిశీలిస్తున్నట్లు ఎంపీడీవో రమణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యద ర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు , అంగన్వాడీ టీచర్లు , వర్కర్లు , ఆయాలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ.వెంకటస్వామి
- కొనసాగుతున్న జీ.పీ కార్మికుల సమ్మె



జోగులాంబ గద్వాల : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారించాలని సీఐటీయూ , ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ తదితర సంఘాల ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు పిలుపు నివ్వడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు గ్రామాల్లో నిరంతరం చేస్తున్న శ్రమ వల్లే ప్రభుత్వం జాతీయ స్థాయిలో అవార్డులు అందుకుంటుందన్నారు. మానవ మాల,మూత్రాలను సైతం చేతులతో ఎత్తి వేసే అత్యంత అమానవీయ పనులు చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను దేవుళుగా ప్రకటిస్తే సరిపోదని వారికి వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించినప్పుడే వారికి న్యాయం చేసినట్లు అవుతుందని అన్నారు. గ్రామాల్లో అనేక రకాల పని ఒత్తిడులను తట్టుకొని పనిచేస్తున్న కార్మికులను వేతనాలను పెంచడానికి ప్రభుత్వం వెనుకడుగులు ఎందుకు వేస్తుందో అర్థం కావడం లేదని అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, పెండింగ్‌లో వేతనాలు ఉంచడం ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శించారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని అదేశించిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల్లో చలనం లేకపోవడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పని చేస్తున్న కార్మికులు మరణించిన తర్వాత వారిని పట్టించుకునే నాధుడు కరువయ్యారని విమర్శించారు. కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పేర్ నర్సింహా , జిల్లా కమిటీ సభ్యులు ఈశ్వర్ , వివిధ గ్రామ పంచాయతీల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ధరూర్ : జీపీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి జమ్మిచేడు కార్తీక్ , జీపీ అధ్యక్షుడు బీచుపల్లి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్లు చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి నాలుగోరోజుకు చేరింది. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి, జీపీ అధ్యక్షుడు హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల నష్టపరిహారం అందించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలలో 50 వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది పని చేస్తున్నారని వీరందరూ పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారని ఆవేదన వ్యక్తం చేశారు. జీపీ కార్మికులను ప్రభుత్వం కనీసం మనుషులుగా కూడా చూడటం లేదని ఎద్దేవా చేశారు. 2011 సంవత్సరంలో జనాభా ప్రాతిపదికన 500 మందికి ఒక కార్మికుడిని నియమించారని, కానీ 12 సంవత్సరాలలో ప్రజల అవసరాలు కనుగుణంగా పంచాయతీలలో కొత్త కార్మికులను నియమించకుండా ఉన్న కార్మికులతో ఎట్టి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికుల పైన గ్రామ వార్డు మెంబర్ నుంచి సర్పంచ్ వరకు, వైట్ కలర్స్ అందరూ వీరందరినీ బానిసలుగా భావిస్తున్న స్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రకాల వేధింపులకు గురౌతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం శోచనీయమన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనకై సమ్మె చేస్తున్న కార్మికులకు ప్రజాపంథా పార్టీ భుజం భుజం కలుపుతుందన విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో హనుమంతు, దేవరాజు, రంగన్న, గోపాల్ , ఆంజనేయులు ,శాంతన్న , విజయ్ , తిమ్మప్ప, బోడెన్న , ఎలీషా, వీరేష్, ఆదామ్ , చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్‌లను పరిష్కరించాలి..

ఊట్కూర్ : తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. మండలకేంద్రమైన ఊట్కూరులో గ్రామ పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె నాలుగో రోజుకు చేరుకుంది. సమ్మెను ఉద్దేశించి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సుశాంత్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు, సిబ్బందికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కారోబార్ ,బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలన్నారు. ట్రాక్టర్ డ్రైవర్లను పంచాయతీ ద్వారానే డ్రైవర్ లైసెన్స్ ఇప్పించాలని డిమాండ్ చేశారు. వయస్సు మీరిందని సాకుతో కార్మికులను తొలగిస్తే ఆ కుటుంబంలో ఒక్కరికీ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఏడాదికి మూడు జతల దుస్తులు ,చెప్పులు, సబ్బు, నూనెలు ఇవ్వాలని వాటికి నగదు రూపంలో అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.8 గంటల పనిదినాన్ని అమలు చేయాలన్నారు. వారంతపు సెలవులు, పండగ సెలవులు, జాతీయ అర్జిత సెలవులు దినాలను అమలు చేయడంతో పాటు తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె..

గట్టు : తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా ఎంపీడీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మె ఆదివారంనాటికి నాల్గోరోజుకు చేరుకుంది. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బీ. ఆంజనేయులు మద్దతూ తెలిపి మా ట్లాడారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయా లని అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600 చెల్లించాలని, పంపుసెట్టు ఆపరేటర్లకు, ఎలక్ట్రీషియన్లకు, డ్రైవర్లకు, కారోబార్లకు, బిల్ కలెక్టర్ లకు రూ.19,500 నిర్ణయించాలన్నారు.కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణం రద్దు చేయాలని, గ్రామపంచాయతీ సిబ్బందికి కార్మిక చట్టాల అమలు చేయాలని, జీవోనెంబర్ 51సవరించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు హలీం పాష, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శివ, కార్మికులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.







కుల వృత్తులకు పూర్వ వైభవం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- రెండో విడత గొర్రెల పంపిణీ



ధరూర్ : సీఎం కేసీఆర్ వృత్తులకు పూర్వ వైభోగం తీసుకువచ్చారని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని ఓబులోని పల్లి గ్రామంలో రెండోవిడత గొర్రెల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీలకు అతీతంగా ఎలాంటి మధ్య వర్తులు లేకుండా ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా గ్రామాలు అభివృద్ధి చెందుతు న్నాయన్నారు.అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత కల్పిస్తూ కుల,వృత్తులకు పూర్వ వైభవం తీసుకొచ్చా రన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ కూడా ప్రతి లబ్ధిదారుడికి అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.అలాగే మత్స్యకారులకు, గీతన్నలకు, నేతన్నలకు, నాయీ బ్రాహ్మణులకు, రజకులకు తదితర చేతి వృత్తుల వారికీ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం అన్ని విధాలుగా అండగా నిలిచి అన్ని సౌకర్యాలను కల్పిస్తూ వారు కూడా ఆర్థికంగా ఎదిగే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. మిగిలిన, రాని వారికి త్వరలోనే లబ్దిదారులకు గొర్రెలకు బదులుగా వారి ఖాతాలో డబ్బులను జమ చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని, మీరే గొర్రెలను కొనుక్కొని వాటి ద్వారా అభివృద్ధి చెందాలని సూచించారు. కులాలు,మతాల పేరుతో చిచ్చులు పెట్టడానికి ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో రకరకాల వేషాలు వేసుకొని మాయమాటలు చెప్పడానికి వస్తారని.. వారి మాటలను ఎవరూ నమ్మవద్దని అన్నారు. అంతకుముందు కురువ సోదరులు ఎమ్మె ల్యేకి స్వాగతం పలికారు. రెండో విడత గొర్రెలను లబ్దిదారులకు 6 యూనిట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యేను లబ్దిదారులు, సర్పంచ్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు.

దళితుల అభ్యున్నతికి కృషి : ఎమ్మెల్యే

మండలంలోని నెట్టెంపాడు గ్రామానికి చెందిన కత్తెలప్ప, లబ్ధిదారులకు దళిత బంధు కింద రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టిన కోళ్ల ఫారం యూనిట్‌ని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమెహన్ రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ దళితుల కోసం దళిత బంధం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ దళితుల అభివృద్ధికి ప్రత్యేకంగా దళిత బంధు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితుల మహిళలకు కుట్టుమిషన్లు, కుటీర పరిశ్రమలకు సంబంధించిన పరికరాలను అందజేస్తూ వారికి అన్నివిధాలుగా అండగా నిలుస్తున్నారన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీలు నజూమన్నీసా బేగం, రాజారెడ్డి, విజయ్, జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర రెడ్డి, వైస్ ఎంపీపీ వీరన్న, సర్పంచ్ పరుశురాముడు, ఎంపీటీసీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, నాగన్న, భాస్కర్ , రామకృష్ణ నాయుడు, యూత్ మండల అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



క్రాసింగ్ సమయం దాటిన.. సుంకు రాక నష్టపోతున్న రైతన్నలు

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్
- పత్తి పంటల పరిశీలన



జోగులాంబ గద్వాల : పత్తి పంట విత్తి మూడు నెలలు కావస్తున్న మగ పూలకు సుంకు రాకపోవడంతో క్రాసింగ్ చేయలేని పరిస్థితి ఉన్నదని, సమయం దగ్గర పడుతుండడంతో దిగుబడి రాక రైతులు పెట్టుబడి పెట్టి నష్టపోతున్న పరిస్థితి నెలకొన్నదని జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూరు మండలంలోని వివిధ గ్రామాల్లో , గద్వాలలో పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ మాట్లాడుతూ కాకులారం గ్రామంలో దాదాపు 90 ఎకరాలకు పైగా రత్న, నూజివీడు శ్రీరామ, వేద, భవ్య కంపెనీలకు సంబంధించి దాదాపు 42 మంది రైతులు పత్తి సాగు చేయగా,క్రాసింగ్ సమయం మించిపోయిన ఇప్పటివరకు మగ పువ్వులకు సుంకు రాలేదని, అలాగే ఎర్ర తెగులు సోకి రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు అధిక పెట్టుబడితో మరోవైపు పంట నష్టంతో అప్పుల ఊబీలో కూరుకుపోతున్న రైతులను కంపెనీలు ఆదుకునే దిశగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకే మొదటి నుంచి రైతులతో ఒప్పందాలు చేసుకోవాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటాలు చేస్తున్న నాయకుల అండదండలతో ఆర్గనైజర్లు, కంపెనీలు ఒప్పందాలు చేసుకోకుండా రైతులను దోపిడీకి గురి చేస్తున్నాయని అన్నారు. గతంలో కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఒప్పందాలు చేసుకుంటామని హామీ ఇచ్చి తుంగలో తోక్కారని విమర్శించారు. ఆయా కంపెనీలు స్పందించి రైతులను ఆదుకోకపోతే నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. సుంకు రాక నష్టపోయిన రైతులను ఇప్పటిదాకా ఆర్గనైజర్లు గాని, కంపెనీల ప్రతినిధులు గాని వచ్చి పొలాలను పరిశీలించడం లేదని, ప్రశ్నించాల్సిన నాయకులు కంపెనీలకు, ఆర్గనైజర్లకు కొమ్ము కాస్తున్నారని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పిట్టల వెంకటన్న, కురువ చిన్న తిమ్మప్ప, గొల్ల సూర్యనారాయణ, గోపాల్, శ్రీను, చింతకాయల రవి, చాకలి రాముడు, తోల రాజు, గరక జయన్న, ఆమోసు, గుర్రం శ్రీను, గోవిందు, మాదిగ హనుమంతులతో పాటు దాదాపు 40 మందికి పైగా రైతులతోపాటు..నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, నాయకులు తిమ్మప్ప, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, ఆలూరు వెంకట్ రాములు,జగదీశ్, టీమన్ గౌడ్,భూపతి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.